అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
ఆదివారం 17 మార్చి 2024 పేజీలు : 04

# ధర్మవరంలో కదం తొక్కిన టిడిపి శ్రేణులు

**- వరదాపురం సూరికి టికెట్ కేటాయించవద్దంటూ మిన్నంటిన నిరసనలు - పొత్తులకు, బిజెపికి వ్యతిరేకం కాదు**



నిరసన వ్యక్తం చేస్తున్న టిడిపి నేతలు



**ధర్మవరం రూరల్, మార్చి 16 ప్రభాతవార్త**

ధర్మవరంలో తెలుగుదేశం పార్టీకి, కార్యకర్తలకు తీవ్ర ద్రోహం చేసిన వ్యక్తికి టికెట్ ఇవ్వొద్దంటూ పార్టీ శ్రేణులు భారీ స్థాయిలో నిరసన వ్యక్తం చేశారు. పొత్తులో భాగంగా బిజెపి నేత సూర్యనారాయణకు టికెట్ కేటాయిస్తున్నట్టు వార్తలు రావడంతో టిడిపి శ్రేణులు ఆగ్రహించాయి. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న పార్టీ నాయకులు, కార్యకర్తలు వేల సంఖ్యలో ధర్మవరం చేరుకున్నారు. కాలేజీ సర్కిల్ నుంచి గాంధీ విగ్రహం వరకు భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. సూరి మా కొద్దు అంటూ నినాదాలతో హోరెత్తించారు. పార్టీని బ్రతికించాలంటూ నినదించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ.. ధర్మవరంలో 2014 నుంచి 2019 వరకు ఎమ్మెల్యేగా ఉన్న సూరి.. ఏ రోజు కార్యకర్తల్ని పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఒంటెద్దు పోకడలతో పార్టీని పూర్తిగా నాశనం చేశాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. అయినా మనసు చంపుకుని ఆయనకు 2019 ఎన్నికల్లో సహకరించామని గుర్తు చేసుకున్నారు. అయితే 2019 ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత కనీసం నెలరోజులు కూడా ఉండకుండా కేతిరెడ్డి కాళ్లు పట్టుకుని కమిషన్లు ఇచ్చి కాంట్రాక్ట్ పనుల బిల్లులు మంజూరు చేయించుకుని బిజెపిలోకి వెళ్లిపోయారని విమర్శించారు. అప్పట్లో కార్యకర్తలు ఏమవుతారు. పార్టీ పరిస్థితి ఏంటి అని ఆలోచించుకోకుండా కేవలం తన వ్యాపారాలు, డబ్బు కోసం పార్టీని విడిచి పోయా డన్నారు. ఆ రోజు కార్యకర్తలు అనాధల్లామారితే, కష్ట కాలంలో పరిటాల శ్రీరామ ఇక్కడికి వచ్చా డన్నారు. ఇప్పుడు కూడా తాము విజ్ఞప్తి చేస్తే చంద్రబాబు ఆదేశించిన తర్వాతనే శ్రీరామ్ వచ్చారని గుర్తు చేశారు. అప్పటి నుంచి నేటి వరకు కార్యకర్తలకు అండగా ఉంటూ ధర్మవరంలో పార్టీకి ఊపిరి పోశారన్నారు. వచ్చే ఎన్నికల్లో ఇక్కడ టిడిపి గెలిచే పరిస్థితికి తీసుకొచ్చారన్నారు. కానీ అధిష్టానం మాత్రం పొత్తులు అంటూ ఆ టికెట్ ఒక ద్రోహికి కేటాయిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. తాము పార్టీ నిర్ణయాలకు, అలాగే పొత్తులకు, బిజెపికి ఎంత మాత్రం వ్యతిరేకం కాదన్నారు. పొత్తు ధర్మవరం ప్రకారం టికెట్ బిజెపికి ఇస్తామంటే తాము అడ్డు పడతామని, కానీ పార్టీ ద్రోహికి టికెట్ ఇస్తామంటే మాత్రం ఎట్టి పరిస్థితుల్లో ఒప్పుకో మన్నారు. ఈ రోజు పార్టీకి ద్రోహం చేసి పోయాడని, ఇప్పుడు కూడా గెలిచే పరిస్థితి లేదని, భవిష్యత్తులోనూ పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. ఆయన ఓడిన తర్వాత అటు బిజెపిలో కూడా ఉండే పరిస్థితి లేదని, ఇది బిజెపి అధిష్టానం కూడా గుర్తించాలన్నారు. అందుకే టికెట్ ఇస్తే శ్రీరామ్‌కు ఇవ్వాలని, పొత్తులో భాగంగా బిజెపికి ఇవ్వాల్సి వస్తే సూరికి కాకుండా ఎవరికి ఇచ్చానా సహకరిస్తామన్నారు. సూరికి టికెట్ ఇస్తే మూకుమ్మడిగా రాజీనామాలు చేస్తామన్నారు. అలాగే ఇక్కడ పార్టీ బ్రతికే పరిస్థితి లేదని పార్టీ నాయకులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ధర్మవరంలో జరిగిన భారీ నిరసనతో అన్ని మండలాల్లోను నాయకులు, బిజెపి అభ్యర్థిగా సూరిపై ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు. తమగ్రామాలకు కనీసం ప్రచారానికి కూడా రానివ్వమని హెచ్చరిస్తున్నారు.

# ఇక ఎన్నికల కురుక్షేత్రమే





❖ ఎట్టికేలకు వైసీపీ అభ్యర్థుల జాబితా విడుదల
❖ సిట్టింగ్‌లకు అవకాశాలు ❖ నలుగురు ఎమ్మెల్యేలను పక్కన పెట్టారు
❖ కూటమి తరపున మూడు స్థానాలు పెండింగ్

**అనంతపురం, మార్చి 16 ప్రభాతవార్త బ్యూరో**

ఎట్టకేలకు ఎన్నికల నోటిఫికేషన్ శనివారం విడుదలైంది. ఇక ఎన్నికల నిబంధనలు అమల్లోకి వచ్చినట్లే అధికారులు నిక్కచ్చిగా నిబంధనలు పాటించాల్సి ందే. ఎన్నికల నిబంధనలు అమలు చేసేందుకు అధికారులు శ్రీకారం చుట్టబోతున్నారు. ఇదే సమయంలో రాజకీయ పార్టీలు కూడా తమ అభ్యర్థులను ప్రకటించి ఎ న్నికల కురుక్షేత్రంలో యుద్ధానికి సిద్ధమవుతున్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో టిడిపి, జనసేన, బిజెపి కూటమి తరపున రెండు ఎంపి స్థానాలకు, మూడు ఎమ్మెల్యే స్థానాలకు అభ్యర్థులను ప్రకటించాల్సి ఉంది. అనంతపురం అర్బన్, గుంతకల్లు, ధర్మవరం స్థానంతోపాటు అనంతపురం హిందూపురం ఎంపి స్తానాలకు టిడిపి, జనసేన కూటమి అభ్యర్థులను ప్రకటించాల్సి ంది. ఇందులో భాగగా ఆయా పార్టీల అధజష్ఠాన వర్గాలు కసరత్తు చేస్తూనే ఉన్నాయి. అనంతపురం అర్బన్ స్థానాన్ని జనసేన, ధర్మవరం స్థానాన్ని బిజెపి అడుగుతోంది. అయితే అన్ని ఎమ్మెల్యే స్థానాలతోపాటు ఎంపి స్థానాలకు తెలుగు తమ్ముళ్లలో కూడా గట్టిగా పోటీ ఉండడం గమనించ దగ్గ విషయం. ఇదిలా ఉండగా ఉమ్మడి అనంతపురం జిల్లాలో 14 ఎమ్మెల్యే, రెండు ఎంపి స్థానాలకు శనివారం రాబోయే ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులను అధికారికంగా ప్రకటించడం విశేషం. రాష్ట్రస్థాయిలోనే అభ్యర్థులను ఇడుపులపాయలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో వైసీపీ నేతలు విడుదల చేశారు. అందులో భాగంగా తాడిపత్రి స్థానానికి సిట్టింగ్ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, గుంతకల్లుశాసనసభ స్థానానికి సిట్టింగ్ ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి, శింగనమల శాసనసభ స్థానానికి నియోజకవర్గ సమన్వయ కర్త వీరాంజినేయులు, ఉరవకొండ శాసనసభ స్థానానికి మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర్‌రెడ్డి, కళ్యాణదుర్గం శాసనసభ స్థానానికి అనంతపురం ఎంపి తలారి రంగయ్య, రాయదుర్గం శాసనసభ స్థానానికి నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి, అనంతపురం అర్బన్ స్థానానికి సిట్టింగ్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, రాప్తాడు స్థానానికి సిట్టింగ్ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిలను రాబోయే ఎన్నికల్లో వైసీపీ తరుపున బరిలో దిగనున్న అభ్యర్థులుగా వైసీపీ అధికారికంగా ప్రకటించింది. కదిరి శాసనసభ స్థానానికి నియోజకవర్గ సమన్వయకర్త మగ్బుల్ అహ్మద్, పుట్టపర్తి శాసనసభ స్థానానికి సిట్టింగ్ ఎమ్మెల్యే దిద్దుకుంట శ్రీధర్‌రెడ్డి, మడకశిర శాసనసభ స్థానానికి నియోజకవర్గ సమన్వయకర్త ఈరలక్కప్ప, హిందూపురం శాసనసభ స్థానానికి నియోజకవర్గ సమన్వయ కర్త కురుబ దీపిక, పెనుకొండ శాసనసభ స్థానానికి మంత్రి ఉషాశ్రీ చరణ్, ధర్మవరం శాసనసభ స్థానానికి కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేపర్లను రాబోయే ఎన్నికల్లో ఆయా అసెంబ్లీ స్థానాలకు వైసీపీ తరుపున పోటీ చేసే అభ్యర్థులుగా అధికారికంగా ప్రకటించారు. ఇదే విధంగా హిందూపురం లోక్ సభ స్థానానికి వైసీపీ అభ్యర్థిగా వాల్మీకి సామాజిక వర్గానికి చెందిన మాజీ ఎంపి శాంతమ్మ, అనంతపురం శాసనసభ స్థానానికి కురువ సామాజిక వర్గానికి చెందిన మాజీ మంత్రి పెనుకొండ ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్‌నారాయణ పేరును రాబోయే ఎన్నికల్లో ఎంపి అభ్యర్థులుగా వైసీపీ అభ్యర్థులుగా ప్రకటించారు. వైసీపీ ఎమ్మెల్యేతోపాటు ఎంపి అభ్యర్థులను ప్రకటించడంతో ఇక వారు ఎన్నికల ప్రచారంలో చురుకుగా పాల్గొనే అవకాశం ఉంది. నలుగురు సిట్టింగులకు పక్కన పెట్టారు. ఉమ్మడి అనంతపురంజిల్లాలో నలుగురు సిట్టింగ్ ఎమ్మెల్యేలకు పక్కన పెట్టారు. శింగనమల ఎమ్మెల్యేజొన్నలగడ్డ పద్మావతి, రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి, కదిరి ఎమ్మెల్యే డాక్టర్ సిద్దారెడ్డి, మడకశిరఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామిలకు టికెట్లు ఇవ్వలేదు. వాళ్ల స్థానంలో ఇతరులకు ముందుగానే నియోజకవర్గ సమన్వయకర్తలుగా నియమించి వారికే ఇప్పుడు టికెట్లు ఇవ్వడం విశేషం. రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి మాత్రం వైసీపీ నుంచి బిజెపిలోకి చేరారు. బిజెపి తరుపున ఎక్కడ పోటీ చేస్తారో తెలియడం లేదు. టికెట్ దక్కని మిగతా ఎమ్మెల్యేలు స్తబ్దతగా ఉన్నారు. పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ వస్తున్నారు.

**వైసీపీలో మార్పులు ఫలితాన్ని ఇస్తాయా..**

ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఒక స్థానంలో ఉన్న సిట్టింగ్ ఎమ్మెల్యేని తీసుకెళ్లి మరొక స్థానానికి టికెట్లు ఇచ్చిన సంఘటనలు ఉన్నాయి. ముందుగానే వైసీపీ కసరత్తుచేసి సమన్వయకర్తలుగా నియమించి ఇప్పుడు టికెట్లు ఇచ్చింది. అందులో భాగంగా కళ్యాణదుర్గం స్థానం నుంచి మంత్రిగా ఉన్న ఉషాశ్రీ చరణ్‌ను పెనుకొండ స్థానం టికెట్ ఇచ్చింది. పెనుకొండ ఎమ్మెల్యేగా ఉన్న మాజీ మంత్రి శంకర్‌నారాయణకు అనంతపురం లోక్ సభ టికెట్ ఇచ్చింది. అనంతపురం ఎంపిగా ఉన్న తలారి రంగయ్యకు కళ్యాణదుర్గం శాసనసభ స్థానం టికెట్ ఇచ్చింది. ఈ విధంగా వైసీపీ అధిష్టాన వర్గం చేసిన మార్పులు చేర్పులు, ప్రయోగాలు ఏమేరకు ఫలిస్తాయో వెయిట్ చేయాలి.

# నెమలి వాహనంపై విహరించిన చంద్రమౌళీశ్వరుడు

**- ఉత్సవంలో పాల్గొన్న పీఠాధిపతి, ఉత్తరాధికారి, సహాయ కమీషనర్**
**- నేడు వైభవంగా జరుగనున్న పీఠాధిపతుల అడ్డపల్లకీ ఉత్సవం**


చంద్రమౌళీశ్వరుడి నెమలి వాహనోత్సవంలో పాల్గొన్న ఉత్తరాధికారి జగద్గురు డాక్టరు కరిబసవరాజేంద్రస్వామి, సహాయ కమీషనర్ కె.చిట్టెమ్మ తదితరులు

**ఉరవకొండ, మార్చి 16 ప్రభాతవార్త**

ఉరవకొండ పట్టణంలోని ప్రసిద్ధ గవిమఠ సంస్థానంలో వెలసిన చంద్రమౌళీశ్వరస్వామి నెమలి వాహనంపై విహరించారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వస్తిశ్రీ శోభకృత్‌నామ సంవత్సరం పాల్గుణ శుద్ధ సప్తమి శనివారం రాత్రి నెమలి వాహనోత్సవం కన్నుల పండువగా జరిగింది. గవిమఠం పీఠాధిపతులు జగద్గురు చెన్నబసవ రాజేంద్రమహాస్వామి ఆధ్వర్యంలో సహాయ కమీషనర్ కె.చిట్టెమ్మ పర్యవేక్షణలో జరిగిన ఉత్సవంలో ఉత్తరాధికారి జగద్గురు డాక్టరు కరిబసవరాజేంద్రస్వామి, సిద్ధగంగ మఠ శాఖామఠం అరుదూరు మఠం చెన్నబసవస్వామి వెంటరాగా చంద్రమౌళీశ్వరస్వామి ఉత్సవమూర్తిని మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ ఆలయం నుండి తీసుకువచ్చి నెమలి వాహన రథంపై కొలువుదీర్చిన అనంతరం పూజలు నిర్వహించి బాణాసంచా పేల్చుతూ ఉత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. గజలక్ష్మి ముందు నడుస్తుండగా ఉత్సవం ఎదురుబసవన్న గుడి వరకు కొనసాగగా అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మఠానికి చేర్చడంతో కార్యక్రమం ముగిసింది. కార్యక్రమంలో మఠం ఏజెంటు పి.రాజన్నగౌడ్, అర్చకుడు విరుపాక్షి, వీరశైవ సమాజం బాధ్యులు బి.పి.వీరప్ప, మఠం సిబ్బంది పాల్గొనగా ఉరవకొండ నుండే కాకుండా చుట్టుప్రక్కల గ్రామాల నుండి వందలాది మంది భక్తులు ఈ ఉత్సవంలో పాల్గొన్నారు. కాగా ఆదివారం (నేడు) పీఠాధిపతుల అడ్డపల్లకీ ఉత్సవం ఉదయం అంగరంగ వైభవంగా జరుగనుంది.



# దశాబ్దాల కల నెరవేర్చిన జగన్

**- ప్రజల చిరకాల స్వప్నం శింగనమల చెరువు లోకలైజేషన్**
**- ఈ చారిత్రక విజయానికి నిదర్శనం స్తూపం**
**- ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి**


గంగపూజ చేస్తున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

**శింగనమల, మార్చి 16 ప్రభాతవార్త**


రాష్ట్రంలో అనేక ముఖ్యమంత్రులు ఎమ్మెల్యేలు పరిపాలన చేసిన శింగనమలచెరువు లోకలైజేషన్ చేసిన వారు లేరని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక సమస్యను ఆయన దృష్టికి తీసుకెళ్లిన వెంటనే నాలుగున్నర దశాబ్దాల ప్రజల కలను నెరవేర్చారని, ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని రంగరాయులు చెరువు లోకలైజేషన్ సాధించడంతో ఈ చారిత్రక విజయాన్ని పురస్కరించుకుని మరువకొమ్మలో నియోజకవర్గ రైతులు ఏర్పాటు చేసిన స్తూపాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. శింగనమల చెరువు జిల్లాలోనే అతి పెద్దదని ఈ చెరువులో నీరు ఉంటే భూ గర్భ జలాలు పె రిగి చుట్టుపక్కల అనేక మంది రైతన్నలు వ్యవసాయం చేసుకోవడానికి వీలుంటుందన్నారు. గతంలో లోకలైజేషన్ అనే వాటిని రాజకీయ పార్టీలు 1978 నుంచి ఎన్నికల హామీగా మార్చారని ఒకానొక దశలో టిడిపి హయాంలో లోకలైజేషన్ జిఓ తెచ్చామని ప్రచారం చేసుకున్నారని, ప్రజలు వాటిని నమ్మలేదన్నారు. వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి శింగనమల చెరువుకు ఒక టీఎంసీ నీరు కేటాయించే విధంగా జీవో తీసుకురావడం జరిగిందన్నారు. శింగనమల ప్రజల చిరకాల కోరిక లోకలైజేషన్ చేసి నెరవేర్చారన్నారు. ఈ చెరువుకు ప్రతియేటా ఒక టిఎంసీ కృష్ణ జలాలు కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేయడంతో హంద్రీనీవా కాలువ ద్వారా పిఎబిఆర్, అటు నుంచి మిడ్ పెన్నార్, అక్కడ నుంచి దక్షిణ కాలువ ద్వారా శింగనమలచెరువుకు నీరు రానున్నాయి. చెరువు నీటి నిల్వ సామర్థ్యం ఒక టిఎంసి, నీరు వదిలితే యేటా పంటలు పండుతాయన్నారు. ఈ లోకలైజేషన్ చేయడం ద్వారా చెరువులో నీరు ఉంటే 300 మంది మత్స్యకార కుటుంబాలకు ఆధారం లభిస్తుం దన్నారు. ఈ కార్యక్రమంలో ఏపి నాటక అకాడమి చైర్‌పర్సన్ సిహెచ్ ప్రమీళ, మైనింగ్ డైరెక్టర్ జయసుద, శింగనమల మార్కెట్‌యార్డు చైర్మన్ భూమిరెడ్డి సునీత, వైస్ చైర్మన్ గీతాభాయి, వైస్ ఎంపిపి విజయ, సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మనశ్రీరామిరెడ్డి, శింగనమల మండల కన్వీనర్ చిట్రాల బాలకృష్ణ, గార్లదిన్నె నరేందర్ రెడ్డి, చెన్నకేశవులు, బండ మీదపల్లి నరసింహా రెడ్డి, బండి లలితా కళ్యాణి, వెంకటనారా యణ, ఎన్‌వి. నారాయణ, నాగవర్ధన్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, లక్ష్మినారాయణరెడ్డి, అలీబాషా తిరుపతయ్య, శ్రీ నివాసులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యేను గజమాలతో సత్కరిస్తున్న అభిమానులు

## నియోజకవర్గంలో ఏ పార్టీ గెలిస్తే..

# అధికారం ఆ పార్టీదే

**- ఒక్కసారి ఎమ్మెల్యే అయితే మరోదఫా గెలవడం కష్టసాధ్యం**
**- చరిత్ర పునరావృతం అవుతుందా.. లేక ఓటరు శైలితో చరిత్రమారనుందా !**



గుంతకల్లు నియోజకవర్గ చిత్రపటం

**గుత్తి, మార్చి 16 ప్రభాతవార్త**

ఉమ్మడి రాష్ట్రం మొదలుకుని రాష్ట్ర విభజన అనంతరం వరకు టిడిపి ఆవిర్భావం పిమ్మట గుంతకల్లు (గుత్తి) నియోజకవర్గంలో ఏ పార్టీ అభ్యర్థి గెలిస్తే ఆ పార్టీ అధికారం చేపట్టడం రివాజుగా వస్తోంది. అదేవిధంగా ఒక దఫా ఎమ్మెల్యే అయిన వ్యక్తి మరోదఫా ఎమ్మెల్యేగా గెలవడం కూడా కష్టసాధ్యం. ఈ వ్యవహారం యాదృచ్ఛికమా లేక కాకతాళీయమా అన్న అంశాన్ని పక్కన పెడితే జరిగిన పరిణామాలు, రికార్డులను పరిశీలిస్తే ఎవరు కాదనలేదన్న సత్యం గోచరిస్తోంది. రాజకీయచైతన్యమైన, రాజకీయ సంక్షోభమైనా నియోజకవర్గం ఒక ఉదాహరణగా నిలుస్తోందని చెప్పవచ్చు. ఒక్కసారి ఎమ్మెల్యే అయిన వ్యక్తి మరోదఫా ఎన్నికల్లో పాల్గొంటే గెలవడం కష్టసాధ్యం..ఓటమి తథ్యం అన్న నానుడి కొనసాగుతోంది. అందుకు ఉదాహరణగా 1989 సంవత్సరంలో అరికెర జగదీష్ కాంగ్రెస్ అభ్యర్థిగా విజయం సాధించినప్పటికి 1994లో వెంటనే మరోదఫా ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి పరాజయం పాలయ్యారు. 1994లో టిడిపి అభ్యర్థిగా గెలిచిన గాదె లింగప్ప 1999లో కాంగ్రెస్ అభ్యర్థిగా ఘోరపరాజయం పాలయ్యారు. కనీసం డిపాజిట్లు దక్కలేదు. 2014లో రామగోని జితేంద్రగౌడ్ టిడిపి అభ్యర్థిగా విజయం సాధించి 1919లో అదే పార్టీ తరుపున పోటీ చేసి ఘోర పరాజయం పాలయ్యారు. ఒకే అభ్యర్థిగా వరుసగా కాకుండా వేర్వేరుగా పోటీ చేసిన నేపథ్యంలో కేవలం గాదె లింగప్ప మాత్రమే రెండు మార్లు గెలుపొందారు. 1985, 1994లో ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఈ నియోజకవర్గంలో విడతల వారిగా పోటీ చేసి రెండు దఫాలుగా ఎమ్మెల్యేగా గెలిచిన ఘనత కేవలం ఆయనకే దక్కింది. 1982లో టిడిపి పార్టీ ఆవిర్భావం తరువాత జరిగిన పోలింగ్ సరళిని పరిశీలిస్తే వాస్తవాలు వెల్లడవుతాయి.

| క్ర.స. | ఎన్నికల జరిగిన సంతవ్సరం | గెలిచిన అభ్యర్థి | గెలుపొందిన పార్టీ | అధికారం చేపట్టిన పార్టీ |
|---|---|---|---|---|
| 1. | 1983 | పత్తిరాజ గోపాల్ | తెలుగుదేశం | తెలుగుదేశం |
| 2. | 1985 | గాదె లింగప్ప | తెలుగుదేశం | తెలుగుదేశం |
| 3. | 1989 | అరికెర జగదీష్ | కాంగ్రెస్ | కాంగ్రెస్ |
| 4. | 1994 | గాదె లింగప్ప | తెలుగుదేశం | తెలుగుదేశం |
| 5. | 1999 | సాయినాథ్‌గౌడ్ | తెలుగుదేశం | తెలుగుదేశం |
| 6. | 2004 | నీలావతి | కాంగ్రెస్ | కాంగ్రెస్ |
| 7. | 2009 | మధుసూదన్‌గుప్తా | కాంగ్రెస్ | కాంగ్రెస్ |
| 8. | 2014 | జితేంద్రగౌడ్ | తెలుగుదేశం | తెలుగుదేశం |
| 9. | 2019 | వై.వెంకటరామిరెడ్డి | వైసిపి | వైసిపి |
| 10. | 2024 | ? | ? | ? |

రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినప్పటికి పూర్వ గుత్తి, ప్రస్తుతం గుంతకల్లు నియోజకవర్గంలో ఏ పార్టీ అభ్యర్థి గెలిస్తే ఆ పార్టీ అధికారంలోకి వస్తుందన్న దానికి ఇది ఉదాహరణ. అదేవిధంగా గుంతకల్లులో అధికారంలో వున్న ముఖ్యమంత్రి బహిరంగసభలో హాజరైతే ఆ పార్టీ ఓటమి తథ్యం. అదేవిధంగా ప్రతిపక్షనేత సభకు హాజరైతే ఆ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్న నానుడి కొనసాగుతోంది. ప్రజల్లో నెలకొన్న ఈ సెంట్‌మెంట్ వాస్తవ పరిస్థితికి దర్పణం పడుతోంది. జరగబోయే ఎన్నికల్లో సెంటిమెంట్ పునరావృతం అవుతుందా లేదా ఓటర్లు విలక్షణంగా తీర్పు ఇస్తారా అన్నది తేలాల్సి వుంది.

# త్రాగునీటి సరఫరా కోసం ఇబ్బంది లేకుండా చర్యలు

**అనంతపురం కలెక్టరేట్, మార్చి 16 ప్రభాతవార్త**

విజయవాడ సిఎస్ కార్యాలయం నుండి శనివారం గ్రూప్-1 పరీక్షలకు సంబంధించిన సూచనలు, మోడల్ కోడ్ ఆఫ్ కండెక్ట్‌పై సూచనలు, పట్టా, డికెట్, ప్రభుత్వ భూములకు సంబంధించి భూ సేకరణ, ఆర్అండ్ఆర్ సమస్యలు, కరువు మండలాల్లో వేజ్ జనరేషన్, తాగునీరు, ఆరోగ్యం, వైద్యం, సంక్షేమం, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియోకాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. అనంతపురం కలెక్టరేట్‌లోని వీడియోకాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేసవిలో తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలో గుంతకల్లు మండలంలోని మొలకలపెంట, వెంకటాంపల్లి, గురబాడు గ్రామాల్లో ట్యాంకర్ల ద్వారా తాగునీటి సరఫరా చేస్తున్నామన్నారు. జిల్లాలోని పిఎబిఆర్ డ్యాంలో ప్రస్తుతం 1.50 టిఎంటిసిల నీరు నిల్వ వుందని, ఇక్కడి నుండి కళ్యాణదుర్గం, శ్రీసత్యసాయి జిల్లాలోని హిందూపురం, మడకశిర, తదితర ప్రాంతాలకు తాగునీటి సరఫరా కావడం జరుగుతోందన్నారు. జిల్లా పరిషత్ నుండి 15వ ఆర్థిక సంఘం నిధులు ఉపయోగించుకునేలా పిఅండ్ఆర్డీ నుండి అనుమతులు ఇవ్వాలని కోరారు. తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బంది ఎదురుకాకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సిఇఒ వైఖోమ్ నిదియాదేవి, ఎస్‌డిసి ఆనంద్, ఆర్‌డబ్ల్యుఎస్ ఇఇ జవహర్‌కుమార్, డిఎంహెచ్‌ఒ డాక్టర్ ఈబి.దేవి, ఆరోగ్యశ్రీ జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ కిరణ్‌కుమార్‌రెడ్డి, జిల్లా వ్యవయశాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నాగరాజారావు, డ్వామా పిడి వేణుగోపాల్‌రెడ్డి, డిఐఒ యుగంధర్, ఎప్డిపి నోడల్ అధికారి డాక్టర్ సుజాత, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ ఎం.గౌతమి

# పొట్టి శ్రీరాములు సేవలు, ప్రాణ త్యాగం మరువలేనివి

**- పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా చిత్రపటానికి నివాళులు అర్పించిన జిల్లా ఎస్పీ**



నివాళులు అర్పిస్తున్న జిల్లా ఎస్పీ కెకెఎన్ అన్బురాజన్ తదితరులు

**అనంతపురం, మార్చి 16 ప్రభాతవార్త ప్రతినిధి**

ఆంధ్రప్రదేశ్ కోసం ప్రాణ త్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీ రాములు సేవలు మరువలేనివని జిల్లా ఎస్పీ కెకెఎన్ అన్బురాజన్ అభిప్రాయ పడ్డారు. జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో శనివారం పొట్టి శ్రీ రాములు జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పొట్టి శ్రీ రాములు ఆంధ్రప్రదేశ్‌కు చేసిన సేవలు, ప్రాణత్యాగం గురించి కొనియాడారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా చేసుకుని విధుల్లోపునగరంకితం అవుదామని అదనపు ఎస్పీలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఆర్.విజయభాస్కర్ రెడ్డి, జి.రామకృష్ణ, ఎస్.లక్ష్మినారాయణరెడ్డి, ఆర్ఐ రాముడు, ఏఓ శంకర్, జిల్లా పోలీస్ అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్‌నాథ్, సుధాకర్‌రెడ్డి, గాండ్ల హరినాథ్, శ్రీ నివాసులునాయుడు, తేజ్‌పాల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమం అభివృద్దే మా లక్ష్యం

**- పైప్‌లైన్ పనులకు జడ్పీటీసీ సభ్యురాలు లావనూరు శోభామధుసూదన్‌రెడ్డి భూమిపూజ**



పైప్‌లైన్ పనులకు భూమిపూజ చేస్తున్న జడ్పీటీసీ సభ్యురాలు లావనూరు శోభామధుసూదన్‌రెడ్డి

**పామిడి, మార్చి 16 ప్రభాతవార్త**

ప్రజాసంక్షేమం అభివృద్దే మా లక్ష్యం అని జడ్పీటీసీ సభ్యురాలు లావనూరు శోభామధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు. మండల పరిదిలోని రామగిరి దిగువతండాలో జడ్పీ నిధులు జేజేఎం పథకం కింద రూ.7.80 లక్షలు, 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.5 లక్షలు, జేజేఎం పథకం కింద రూ.7.60 లక్షలు, కట్టకిందపల్లిలో 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.5 లక్షలుతో త్రాగునీటిని సరఫరా చేసేందుకు చేపట్టనున్న పైప్‌లైన్ పనులకు శనివారం జడ్పీటీసీ సభ్యురాలు లావనూరు శోభామధుసూదన్‌రెడ్డి భూమిపూజ చేపట్టారు. రాష్ట్రంలోని అన్నివర్గాలకు ఆర్థికంగా చేయూతను అందిస్తూ ప్రతి గడపకు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. వైసీపీ గెలుపుకు అలుపెరుగని కృషి చేస్తూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి, గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి ఆశయాలకు అనుగుణంగా మండలాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతూ ప్రజాభ్యున్నతికి పాటుపడుతామని తెలిపారు. రాష్ట్రాభివృద్ధి ప్రజాసంక్షేమమే లక్ష్యంగా ముందుకెళ్తున్న జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా నియోజకవర్గ అభ్యున్నతికి అలుపెరుగని కృషి చేస్తున్న వై.వెంకట్రామిరెడ్డిని మరోసారి గుంతకల్లు ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రజలను కోరారు. అనంతరం పట్టణంలో పామిడి, గుత్తి ప్రజలకు త్రాగునీటిని సరఫరా చేసేందుకు వేసిన బోర్లను ప్రారంభించారు. ఈకార్యక్రమంలో వైసీపీ కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి లావనూరు మధుసూదన్‌రెడ్డి, పార్టీ పట్టణ కన్వీనర్ జోజోడే కుమార్, గ్రామసర్పంచు పార్వతి, నాయకులు బద్రీనాయక్, మనోజ్, సురేష్, సూర్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశంకు మాజీ ఎంపిపి ఉమాపతినాయుడు రాజీనామా



**నార్పల రూరల్, మార్చి 16 ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు మాజీ ఎంపిపి నల్లపాటి ఉమాపతినాయుడు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ శింగనమల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీలో మితిమీరిన గ్రూపు తగాదాల కారణంగా పార్టీలో పనిచేయలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఒకవైపు పార్టీ అధినేత చంద్రబాబునాయుడు అందరినీ కలుపుకుని తెలుగుదేశం పార్టీ విజయానికి కృషి చేయాలని చెప్పినా ఇక్కడి నాయకులు విస్మరిస్తున్నారన్నారు. శింగనమల నియోజకవర్గంలో ఎందరో పార్టీకి ప్రాణమిచే సీనియర్ నాయకులు, కార్యకర్తలు సైతం గ్రూపు తగాదాలతో తల్లడిల్లి పోతున్నారన్నారు. కనీసం నియోజకవర్గంలో మొదలు పెట్టిన ఎన్నికల ప్రచార కార్యక్రమానికి సీనియర్ నాయకులతో పాటు తనను పిలవకపోవడం దారుణమన్నారు. పార్టీ పుట్టినప్పటి నుండి పనిచేసిన సీనియర్ నాయకులకు కార్యక్రమ నిర్వాహకులు కనీసపు సమాచారం ఇవ్వలేదన్నారు. తెలుగుదేశం పార్టీలో గత 30 సంవత్సరాలుగా తాను పనిచేస్తున్నాన్నని, గతంలో మండల పరిషత్ అధ్యక్షునిగా, మండల పార్టీ అధ్యక్షునిగా పనిచేశానన్నారు. ప్రస్తుతం మొదలు పెట్టిన ప్రచార కార్యక్రమానికి పిలుపు లేకపోవడంతో అవమాన భారంతో తెలుగుదేశం పార్టీకి క్రియాశీలక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నానని ఆయన తెలియచేశారు.

# అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి



నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**అనంతపురం న్యూటౌన్, మార్చి 16 ప్రభాతవార్త**

అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా సంస్థ చైర్మన్ ఎల్ఎం.ఉమామోహన్‌రెడ్డి, సంస్థ కార్యదర్శి రమ పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సంస్థ చైర్మన్ మాట్లాడుతూ.. ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు కొరకు ప్రాణాలర్పించి అమరజీవి అయిన మహా పురుషుడు బాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణ భూతమైన వాడు అని కొనియాడారు. ఇందులో సంస్థ మాజీ చైర్మన్ ఎల్ఎం.మోహన్‌రెడ్డి, సిబ్బంది, పాఠకులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో జగన్..రాప్తాడులో ప్రకాష్



కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

**రాప్తాడు, మార్చి 16 ప్రభాతవార్త**

మన రాప్తాడు నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి మీ అందరి చల్లని దీవెనలు ఆశీస్సులు అందించి మరొక్కసారి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ. రాప్తాడు మండల పరిధిలోని ప్రసన్నాయనపల్లి పంచాయితీ చిన్మయ నగర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న రాప్తాడు మండల వైసీపీ నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాప్తాడు ఎంపిపి చిట్రెడ్డి జయలక్ష్మి సత్యనారాయణరెడ్డి, జడ్పిటిసి పసుపుల హేమావతి ఆది, వైస్ ఎంపి బోయ రామాంజినేయులు, మండల కన్వీనర్ జూటూరు శేఖర్, యూత్ కన్వీనర్ విశ్వనాథ్‌రెడ్డి, స్థానిక నాయకులు లో కేశ్వర్‌రెడ్డి, ఉషారాణి, ఎంపిటిసిలు, సర్పంచులు, చైర్మన్లు, డైరెక్టర్లు, కార్డ్ మెంబర్లు, ఫీల్డ్ అసిస్టెట్లు, గృహ సారధులు, కార్యకర్తలు, అభిమానులు, పార్టీ శ్రేయోభిలాషులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మా జెండా..అజెండా జగనే..!

**- చోటా మోటాలు పోయినా ఇబ్బంది లేదు - ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి**



**తాడిపత్రి, మార్చి16, ప్రభాతవార్త**

మా జెండా..అజెండా జగనేనని, నాపై నమ్మకం ఉంచి, నాకు శాసనసభ ఎన్నికల్లో తాడిపత్రి వైసీపీ అభ్యర్థిగా మరోసారి అవకాశం కల్పించినందుకు మా అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని కేతిరెడ్డి పెద్దారెడ్డి పేర్కొన్నారు. స్థానిక వైసీపీ కార్యాలయంలో శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజల ఆశీస్సులు, మా పార్టీ నాయకులు, కార్యకర్తల సహాయ సహకారాలతో తాడిపత్రిలో మరోసారి విజయకేతనం ఎగురవేస్తామని ఆయన పేర్కొన్నారు. ఇటీవల కొందరు చోటా మోటా నాయకులు పార్టీ ఫిరాయిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయని, అలాంటి వారు మా పార్టీలో లేకపోవడమే మాకు మంచిదని, ఆయన అన్నారు. అలాంటి నాయకుల స్వభావం తెలిసి ఏడాది కాలంగా వారిని దూరంగా పెడుతున్నామని ఆయన తెలిపారు. అలాంటి వారిని ప్రోత్సహిస్తే దౌర్జన్యాలను ప్రోత్సహించడమే అవుతుందని, ప్రజా జీవితం ఛిన్నాభిన్నమవుతుందని, మాపై ప్రత్యర్థులు చేసే ఆరోపణలు నిజమవుతాయనే ఆలోచనతోనే వారిని ప్రోత్సహించడం లేదని ఆయన పేర్కొన్నారు. పార్టీలో ఉంటూనే పార్టీకి ద్రోహం చేసే అలాంటి వారు మా వెంట ఉన్నా లాభం లేదు, పోయినా నష్టం లేదని ఆయన అన్నారు. మా పార్టీని నమ్ముకొని మా వెన్నంటి ఉండే కార్యకర్తలు, నాయకులకు ఎలాంటి కొరత లేదని ఆయన పేర్కొన్నారు.

# ఛలో చిలకలూరి పేట సభను విజయవంతం చేద్దాం

**- కార్యకర్తలకు పిలుపునిచ్చిన మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి**



మాట్లాడుతున్న మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి

**అనంతపురం అర్బన్, మార్చి 16 ప్రభాతవార్త**

టిడిపి బిజెపి జనసేన ఉమ్మడి భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని అనంతపురం మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి పిలుపునిచ్చారు. శనివారం అర్బన్ పార్టీ కార్యాలయంలో క్లస్టర్ యూనిట్ ఇన్‌చార్జ్‌లతో ఆయన సమావేశం నిర్వహించారు. 17న చిలకలూరి పేటలో ప్రజా గళం పేరుతో నిర్వహిస్తున్నట్లు ఎన్నికల సమరానికి సమర శంఖం పూరిద్దామన్నారు. రాష్ట్రంలో వైసీపీ అరాచక పాలనకు సమయం ఆసన్నమైందని, ఎన్నికల నోటిఫికేషన్ కూడా విడుదలైందన్నారు. మరో నెల రోజుల్లో ఎన్నికలు రానున్నాయన్నారు. వాహన ఏర్పాట్లపై ఆయన క్లస్టర్ యూనిట్ ఇన్‌చార్జ్‌లతో మాట్లాడారు. మొత్తం 300 వాహనాలు, భోజన సౌకర్యాలు, తదితర అంశాలపై చర్చించారు. సమావేశంలో నగర అధ్యక్షులు మారుతి కుమార్ గౌడ్, దేవళ్ల మురళీ, రమణ, నటేష్ చౌదరి, నారాయణస్వామి యాదవ్, డిస్కోబాబు, రాజారావు, గోపాల్‌గౌడ్, వన్నూరప్ప, నెట్‌కాన్ చంద్ర, జేయం బాషా, బోయపాటి బాలప్ప, సాకే వెంకటేష్, మార్కెట్, మహేష్, తెలుగు మహిళలు విజయశ్రీరెడ్డి, కృష్ణవేణి, దేవి, వెంకటలోఇ్మ, వరలక్ష్మి, తులసి, రాధ, క్లస్టర్ యూనిట్ ఇన్‌చార్జ్‌లు పాల్గొన్నారు.

# నూతన వధువరులు నిండు నూరేళ్లు సుఖ సంతోషంగా జీవించాలి

**- రుద్రంపేట సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్.**

**అనంతపురం రూరల్, మార్చి16ప్రభాతవార్త:**



నూతన వధువరులకు పెళ్లి కానుకను అందజేస్తున్న వైసిపి నాయకులు

అనంతపురం రూరల్ మండలం పరిధీలోని రుద్రం పేట పంచాయితీలో నివసించే పలమాసి మాదప్ప కుమారుడు రాకేష్, ప్రియాంక వివాహం వాల్మీకి కళ్యాణ మండపం లో శనివారం నిర్వహించగా ఈ వివాహనికి రుద్రంపేట సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్, వైకాపా నాయకులు వడ్డే సుధాకర్ హజరై నూతన వదువరులు నిండు నూరేళ్ల సుఖ సంతోషాతో జీవించాలని ఆశీర్వదించారు.

# పేదల సొంతిటి కలను నిజం చేసిన జగనన్న



ఇంటి పట్టాలను పంపిణీ చేస్తున్న వైకాపా నాయకులు

**బుక్కరాయసముద్రం మార్చి 16 ప్రభాతవార్త**

రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో ఎంతోమందికి బడుగు బలహీనవర్గాలవారి లబ్దిచేకూరిందని వైకాపా మండల ఇన్‌చార్జి ఆలూరు రమణరెడ్డి, జడ్పిటీసీ నీలం భాస్కర్, సర్పంచు పార్వతి అన్నారు. శనివారం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని తహాశీల్దార్ కార్యాలయంలో అర్హులైన లబ్దిదారులకు ఇంటి పట్టాల పంపిణిచేవారు. ఈ సందర్బంగ వారు మాట్లడుతూ జగనన్న 2019 ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతిహామిని నవరత్నలతో అమలుచేశారన్నారు. రాష్ట్రంలో ఎంతోమంది ముఖ్యమంత్రులుగా పనిచేశారు, జగనన్న మీఇంటికి మేలు జరిగింటేనే నాకు ఓటువేయండని చెప్పె ధైర్యం ఒక్క జగనన్నకే ఉందన్నారు. 2024లో మరొక్కసారి ముఖ్యమంత్రిగా చేసుకోవడానికి ఓటు అనే ఆయుధంతో జగనన్నను గెలిపించుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు మండల జెసిఎస్ మండల కన్వీనరు పసులూరు బయపరెడ్డి, ఎంపీటీసీ శివారెడ్డి, చెదుళ్ళ సర్పంచు శీనివాసురెడ్డి, సర్పంచులు చినపరెడ్డి, సద్దారమేష్, ముసలన్న, పూలరంగా, కాలవ సాయి, అంకే నాగరాజు, నీలాంపల్లి నాగేశ్వరరెడ్డి తదితిరులు పాల్గొన్నారు.

# ఎం.వీరాంజినేయులు ప్రొఫైల్



**శింగనమల, మార్చి 16 ప్రభాతవార్త**

శింగనమల నియోజకవర్గం పేరు ఎం.వీరాంజినేయులు, తల్లిదండ్రులు వెంకటప్ప, చక్రాయుపేట మాజీ సర్పంచు ప్రస్తుతం సింగిల్ విండో డైరెక్టర్, పుట్టిన తేది 9/06/1987 విద్యార్హత పిజి, ఎంఎ ఎకనామిక్స్, కులం ఎస్సీ మాదిగ, భార్య సిహెచ్ ప్రమీళ, డిగ్రీ, ఏపి నాటక అకాడమి చైర్‌పర్సన్‌గా ప్రస్తుతం కొనసాగుతున్నారు. ఒక కుమారుడు. రాజకీయ అనుభవం వైకాపా కార్యకర్త, పార్టీ ఆవిర్భావం నుంచి సోషియల్ మీడియాలో పని చేస్తున్నారు. ప్రస్తుతం వైకాపా తరుపున శింగనమల నియోకవర్గం ఎస్సీ వైకాపా తరుపున బరిలో నిలిచారు.

# వైఎస్ఆర్‌సిపి ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా తప్పెట వెంకట నారాయణ



తప్పెట వెంకట నారాయణ

**శింగనమల, మార్చి 16 ప్రభాతవార్త**

వైఎస్ఆర్‌సిపి అధ్యక్షులు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ అనుబంధ విభాగాల్లో పలువురికి చోటు కల్పించారు. అందులో భాగంగా మ ండల పరిధిలోని ఉల్లికల్లు గ్రామానికి చెందిన తప్పెట వెంకటనారాయణకి వైకాపా ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తనకు ఈ అవకాశ: కల్పించిన ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతికి, రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డికి, నియోజకవర్గ సమన్వయ కర్త రామాంజినేయులు, డిసిఎంఎస్ డైరెక్టర్ బొమ్మనశ్రీరామిరెడ్డి, నియోజకవర్గ కార్యకర్తలు, నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రానున్న ఎన్నికల్లో వైకాపా గెలుపుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

# శ్రీ చైతన్య విద్యార్థుల విజయ దుందుబి

**అనంతపురం న్యూటౌన్, మార్చి 16 ప్రభాతవార్త**

ఇండియన్ నేషనల్ టాలెంట్ సర్చ్ ఒలంపియాడ్ రెండవ లెవెల్ పరీక్ష ఫలితాల్లో అనంతపురం జోనుకు చెందిన శ్రీ చైతన్య విద్యార్థులు విజయదుందుబి మోగించారని శ్రీ చైతన్య విద్యా సంస్థల అనంతపురం జోన్ ఏజీఎం సుబ్బారెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా స్థానిక కమ్మభవన్ సమీపంలోని శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం సి, ఎం బ్యాచ్ డేస్ స్కాలర్ క్యాంపస్‌లో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమానికి ముఖ్య అతిథజగా విచ్చేసిన ఏజిఎం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విశ్వనాథ్, షమీనా ఖాన్, తబసుమ్, వెంకటేష్, కలందర్, శాంతి, పర్వీన్‌భాను, నేత్రావతి, ఇర్షద్, శ్రీదేవి, కోఆర్డినేటర్లు రాధాకృష్ణ, తిరుమలేష్, శ్రీనివాస్, నాగభూషణ్, డీన్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బాధితులకు సెల్ ఫోన్లు అందజేత



సెల్‌ఫోన్లను అందజేస్తున్న దృశ్యం

**అనంతపురం, మార్చి 16 ప్రభాతవార్త ప్రతినిధి**

జిల్లా ఎస్పీ కెకెఎన్ అన్బురాజన్ రూ.83 లక్షల విలువ చేసే 311 సెల్‌ఫోన్లు అందజేసినట్లు జిల్లా ఎస్పీ కెకెఎన్ అన్బురాజన్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన శనివారం విలేకర్ల సమావేశాన్ని ఏర్పాటు చేసి వివరాలను వెలువరించారు. మిస్ అయినవి 268 క ఆగా చోరికి గురైనవి 43 మొబైల్స్ ఫోన్లు అన్నారు. ఈ రోజు శనివారం అందజేసిన వాటిలో కలిపి ఇప్పటి వరకు అందజేసిన మొబైల్ ఫోన్లు 8620, వీటన్నింటి విలువ సుమారు రూ.14.50 కోట్లు, జిల్లాలో ప్రజలు మొబైల్ ఫోన్లు చోరీకి గురై అవి ఇతర రాష్ట్రాలకు చేరినా రికవరీలో రాజీపడని జిల్లా పోలీసులు అన్నారు. ప్రస్తుతం అందజేస్తున్న మొబైల్ ఫోన్లలో అనంతపురం జిల్లా నుంచి 259, శ్రీ సత్యసాయి 31, కర్నూలు 10, కర్ణాటక 05, చిత్తూరు 03, తెంగాణ 02, గుంటూరు జిల్లా నుంచి 01 సెల్ ఫోన్ రికవరీ చేశారు. సెల్ ఫోన్ దుకాణం నిర్వాహకులైనా, వ్యక్తులైనా ఎవరైనా సరే అపరిచితులు అమ్మే ఫోన్లను కొనుగోలు చేయవద్దని ఎస్పీ సూచించారు. అమ్మేవారు పరిచయస్తులైనా సరే బిల్లులు, సంబంధిత మొబైల్ ఫోన్ వివరాలు కలిగిన బాక్సులు ఉంటేనే కొనాలని సూచించారు. ఆర్టీసి బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, తదితర ప్రదేశాలలో మోసపు మాటలతో నమ్మబలికే వారి పట్ల ఇబ్బంది పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. జిల్లా పోలీస్ సైబర్ విభాగం సిఐ షేక్ జాకీర్, సిబ్బందిని అభినందించడమే క ఆకుండా సెల్ ఫోన్ల రికవరీలో మంచి కృషి చేసిన పోలీసు అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు జిల్లా ఎస్పీ అందజేశారు. అలాంటి వారుఎక్కడైనా ఎదురైనా ఎస్పీ 9440796800కు సమాచారం చేరవేయాలని విజ్ఞప్తి చేశారు.

# రేపటి నుంచి పదో తరగతి పరీక్షలు

**- విద్యార్థులకు అన్ని ఏర్పాట్లు చేసిన జిల్లా విద్యాశాఖ - డీఈవో బి.వరలక్ష్మి, ఏసి గోవిందనాయక్ వెల్లడి**



మాట్లాడుతున్న డీఈవో బి.వరలక్ష్మి

**అనంతపురం న్యూటౌన్, మార్చి 16 ప్రభాతవార్త**

ఈనెల 18వ తేదీ నుంచి 30వ తేదీ వరకు జరిగే పదో తరగతి పబ్లిక్ పరీక్షలను అన్ని ఏర్పాటు పూర్తి చేసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి బి. బి.వరలక్ష్మి, పరీక్షల విభాగం అసిస్టెంట్ కమీషనర్ గోవిందనాయక్ తెలిపారు. ఈనెల 18వ నుంచి 30వ తేదీ వరకు ప్రతి రోజు ఉదయం 9ః30 గంటల నుండి 12ః45 గంటల వరకు పదో తరగతి పరీక్షలను142 కేంద్రాల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పరీక్షలకు మొత్తం 40,063 మంది విద్యార్థులు హాజరవుతున్నట్లు తెలిపారు. రెండు విడతల్లో వచ్చిన ప్రశ్నపత్రాలను ఆయా పోలీసు స్టేషన్లకు తరలించినట్లు తెలిపారు.

**విద్యార్థులకు అన్ని వసతులు ఏర్పాటు :**

పదో తరగతి పరీక్షలు రాయడానికి వచ్చే విద్యార్థులు నెలపై కూర్చోకుండా బెంచీలపైనే కూర్చోని పరీక్షలను రాయడానికి బెంచీలను ఏర్పాటు చేశారు. అలాగే గదుల్లో వెలుతురు ఉండేందుకు లైట్లు ఏర్పాటు చేశారు. ఉక్కపోత పోయకుండా ఉండేందుకు ఫ్యాన్లు, ఏర్పాటు చేశారు. ఎండకాలం దృష్ట్యా త్రాగునీరును క్యాన్‌లో కాకుండా మట్టి కుండలో ఏర్పాటు చేస్తున్నారు. ప్రతి కేంద్రం వద్ద మెడికల్ సిబ్బంది ఓఆర్ఎస్ ఫ్యాకెట్లతో పాటు పలు రకాల మందులతో ఉండేలా చర్యలు తీసుకున్నారు.

**విద్యార్థులు గంట ముందుగానే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలి :**

పదో తరగతి పరీక్షలు 9ః30 గంటల నుండి 12ః45 గంటల వరకు జరుగుతున్నాయి. అందువలన విద్యార్థులు తాము పరీక్ష రాసే కేంద్రానికి గంట ముందుగానే అంటే 8ః30 గంటలకు చేరుకోవాలని డీఈవో, ఏసి సూచించారు. పరీక్షలు రాయడానికి వచ్చే విద్యార్థులు హాల్‌టికెట్ చూపించి ఆర్టీసీ బస్సులో ఉచితంగా ప్రయాణం చేయవచ్చునన్నారు.

**మండల పరీక్షల అధికారులుగా ఎంఈవోలు:**

కడప ఆర్జేడీ, జిల్లా పరీక్షల అబ్జర్వర్ ఆదేశాల మేరకు జిల్లాలో 31 మండలాల్లో పనిచేస్తున్న ఎంఈవో-1, ఎంఈవో-2లను మండల పరీక్షల అధికారులుగా వారి మండలాల్లోనే ఏర్పాటు చేశారు. వారి మండలాల్లోని పరీక్షల కేంద్రాలను నిత్యం పర్యవేక్షణ చేసి, ఎలాంటి సమస్యలు రానివ్వకుండా, పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా మండల పరీక్షల అధికారులు చర్యలు తీసుకోవాలని డీఈవో తన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

**ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్‌లు ఏర్పాటు :**

పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో మాస్ కాఫీయింగ్ జరగకుండా జిల్లా విద్యాశాఖ గట్టి చర్యలు తీసుకుంటుంది. ఏడు రూట్లకు ఫ్లయింగ్ స్క్వాడ్‌లు ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో ఒక ఎంఆర్ఓ, ఎంఈవో, పోలీసు ఉంటారు. అలాగే ప్రతి కేంద్రం వద్ద సిట్టింగ్ స్క్వాడ్‌ను ఏర్పాటు చేస్తున్నారు. 142 మంది సిఎస్‌లు, 142 మంది డివోలు, దాదాపు 1700 మంది ఇన్విజిలేటర్లను ఏర్పాటు చేశారు. అలాగే 144 సెక్షన్ అమలు చేసి గట్టి పోలీసు బందోబస్తు నిర్వహించనున్నారు.

**సెల్ ఫోన్లను అనుమతిలేదు :**

పదో తరగతి పరీక్షలు జరిగే రోజుల్లో సిఎస్‌లు, డివోలు, ఇన్విజిలేటర్లు, ఇతర సిబ్బందితో పాటు విద్యార్థులు కూడా తమ సెల్‌ఫోన్లను లోపలికి తీసుకెళ్లకూడదని డీఈవో, ఏసి స్పష్టంగా తెలిపారు. అలాగే ఎలక్ట్రికల్ పరికరాలను కూడా తీసుకెళ్లకూడదన్నారు. ఈ విషయాన్ని ఉద్యోగులు, విద్యార్థులు గమనించాలని కోరారు.

**ఉత్తర్వులు అందుకున్న ప్రతి ఉద్యోగి పరీక్షల విధులకు హాజరుకావాల్సిందే :**

పదో తరగతి పరీక్షల విధుల కోసం జిల్లా విద్యాశాఖ అధికారి ఇచ్చిన ఉత్తర్వులు అందుకున్న ప్రతి సిఎస్‌లు, డివోలు, ఇన్విజిలేటర్లు ఖచ్చితంగా తమకు కేటాయించిన కేంద్రంలో విధులకు హాజరుకావాలని, అనారోగ్య కారణాల వలన డీఈవో, పరీక్షల విభాగం నుండి మినహాయింపు పొందిన హెచ్ఎం, టీచర్లు తప్ప మిగితా హెచ్ఎంలు, టీచర్లు తప్పకుండా విధులకు హాజరుకావాలని, హాజరుకాని వారిపై యాక్టు-25 ప్రకారంగా చర్యలు తీసుకుంటామమని డీఈవో, ఏసి తెలిపారు.


**అదే రోజు మధ్యాహ్నం నుంచి ఓపెన్‌స్కూల్ పరీక్షలు**

ఈనెల 18వ తేదీ నుంచి 30వ తేదీ వరకు ప్రతి రోజు మధ్యాహ్నం 2ః30 గంటల నుండి 5ః30 గంటల వరకు 17 కేంద్రాల్లో జరిగే ఓపెన్‌స్కూల్ పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలకు 3749 మంది విద్యార్థులు హాజరవుతున్నట్లు డీఈవో, ఏసి తెలిపారు.

**హెల్ప్‌లైన్ నెంబర్లు ఏర్పాటు :**

పదో తరగతి పరీక్షలు ప్రారంభం అయినప్పటీ నుంచి ముగిసేంత వరకు విద్యార్థులతో పాటు సిఎస్‌లు, డివోలు, ఇన్విజిలేటర్లకు ఏదైనా సందేహం వస్తే వెంటనే హెల్ప్‌లైన్ నెంబర్లు ః 9440594773, 9441575778కు ఫోన్ చేసి నివృత్తి చేసుకోవాలని అని డీఈవో, ఏసి తెలిపారు.

# థ్యాంక్యూ సిఎం జగన్ సార్



సీఎంకు థ్యాంక్యూ చెబుతున్న నేతలు

**అనంతపురం న్యూటౌన్, మార్చి 16 ప్రభాతవార్త**

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు 2 డిఎలు విడుదల చేశారని, 2024 ఏప్రిల్ నెల జీతంతో 3.64 శాతం డిఏ, 2024 జులై నెల జీతంతో 3.64శాతం విడుదల చేస్తూ ప్రభుత్వం జీవో మెస్ నెంబర్ 28, 30 ఉత్తర్వులు ద్వారా మంజూరు చేయడాన్ని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ వ్యవస్థాపకుడు, రాష్ట్ర అధికార ప్రతినిధి కె.ఓబుళపతి శనివారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల పక్షపాతి ముఖ్యమంత్రికి థ్యాంక్యు సిఎం సార్ అని హృదయ పూర్వక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు.

# యాంటీ బయోటిక్ వాడకంపై వైద్యులు ప్రజలు, ప్రజలు అవగాహన కలిగి ఉండాలి

**- డాక్టర్ రవిశంకర్**

**అనంతపురం ఓల్డ్‌టౌన్, మార్చి 16 ప్రభాతవార్త**

యాంటీబయోటిక్ వాడకంపై వైద్యులు, ప్రజలు అవగాహన కలిగి వుండాలని ఇండియన్ సొసైటీ ఆఫ్ క్రిటికల్ కేర్ మెడిసిన్ (ఐఎస్‌సిసిఎం) అసోసియేషన్ అనంతపురం బ్రాంచ్ చైర్మన్ డాక్టర్ రవిశంకర్ పేర్కొన్నారు. ఐఎస్‌సిసిఎం ఆధ్వర్యంలో యాంటీ బయోటిక్ వాడకం, సెప్సిస్ (బ్లడ్ ఇన్‌ఫెక్షన్)పై ఈ ప్రారంభం నుండి వైద్యులు, ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్బంగా ఆయన వార్తతో మాట్లాడుతూ డబ్ల్యుహెచ్ఒ నిబంధనల మేరకు వైద్యులు సర్జరీ అనంతరం రోగులకు కానీ ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో కానీ ఎంత మేరకు యాంటీబయోటిక్ వాడాలి అనే అంశంపై వైద్యులకు, ప్రజలకు అవగాహన నిర్వహిస్తున్నామని ఇందులో భాగంగా నగరంలో పలు ప్రాంతాల్లో అవగాహన సదస్సులు నిర్వహించామని తెలిపారు. ప్రజలు యాంటీబయోటిక్ మందులు కొనే సమయంలో వైద్యులను సంప్రదించి కొనుగోలు చేయాలని తెలిపారు. సాధారణ జబ్బులకు సైతం అత్యున్నతమైన యాంటిబయోటిక్ వాడటం వల్ల భవిష్యత్తులో ఏదేని జటిలమైన అనారోగ్య సమస్య ఏర్పడినప్పుడు వైద్యులు యాంటీబయోటిక్ సూచించినప్పటికి రోగులు వైద్యానికి స్పందించక మృత్యువాత పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న నేషనల్ హెల్త్ మిషన్‌లో భాగంగా రోగులకు ఎంత మేరకు ఎలాంటి మందులు వాడాలని అవగాహనను ఆశా కార్యకర్తలకు సూచిస్తున్నారని వారి సూచనలను పరిగణలోకి తీసుకోకుండా సొంత వైద్యాన్ని తీసుకోవద్దని ప్రజలకు సూచించారు. ఐఎస్‌సిసిఎం దేశవ్యాప్తంగా 100కుపైగా బ్రాంచీల్లో ప్రజలకు ఈ అంశాలపై అవగాహన కల్పిస్తూ సామాజిక స్పృహతో ముందుకు సాగుతోందని తెలిపారు.

04ATP13_04ATP13.qxd 16-03-2024 PM 10:46 Page 1



# భారీ మెజార్టీతో గెలుస్తా..

**- రాప్తాడు నియోజకవర్గంలో జగన్ ఆశీస్సులతో జరిగిన అభివృద్ధి, ప్రతి ఇంటికి అందిన సంక్షేమ పథకాలు, కార్యకర్తల త్యాగాలు నన్ను మళ్లీ గెలిపిస్తాయి - వేల కుటుంబాలను బతికించడానికి మళ్లీ జగన్ రావాలి, తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి - రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాస్‌రెడ్డి**



రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాస్‌రెడ్డి

**అనంతపురం, మార్చి 16 ప్రభాతవార్త బ్యూరో**

పరిటాల సునీత ఇచ్చిన అనేక హామీలను రాప్తాడు నియోజకవర్గంలో చరిత్రలో కలిసిపోతే వాటిని నిజాలు చేసి చూపించా అని రాప్తాడు ఎమ్మెల్యేతోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి అన్నారు. శనివారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించిన నేపథ్యంలో ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి మాట్లాడారు. జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు రాప్తాడులో మళ్లీ బరిలో నిలుస్తున్నా పేరూరు డ్యాంకు నీళ్లు తీసుకొచ్చా. రామగిరి వేలాది మంది పేద రైతులకు ఉచిత బోర్లు వేశాం. మహిళలకు ఉపాధి కల్పించేందుకు గార్మెంట్ పరిశ్రమ ఏర్పాటుకు భూములు కేటాయించారు. 10వేల మంది మహిళా పాడి రైతుల కోసం అమ్మ డెయిరీ తీసుకొచ్చాం. 17వేల ఇళ్ల నిర్మాణాలు చేశాం, 20 వేల ఇంటి పట్టాలు ఇచ్చాం. మరో 10 వేల ఇళ్లకు డిపిఆర్ మంజూరైంది. డిబిటి, నాన్ డిబిటి కింద నియోకవర్గంలో 3వేల కోట్ల రూపాయలు ప్రజలకు పంచాం. ప్రతి చెరువుకూ నీళ్లిచ్చాం. చరిత్రలో ఎప్పుడూ నీళ్లు చూడని చెరువులకు సైతం నీళ్లు తీసుకొచ్చి మరువలు పారించాం. జగన్‌పాలనలో ఈ ఐదేళ్లు ప్రతి గడప చాలా సంతోషంగా గడిపింది. 117 కోట్లతో 110 గ్రామాలకు పిఎబిఆర్ నీళ్లు తీసుకొచ్చామన్నారు. వేల కుటుంబాలను బతికించడానికి మళ్లీ జగన్ రావాలిలని తోపుదుర్తి ప్రకాస్‌రెడ్డి రావాలి ప్రజలు ఇప్పటికే డిసైడ్ అయ్యారు. తప్పకుండా భారీ మెజార్టీతో గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు.

# గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి



కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

**అమడగూరు, మార్చి 16 ప్రభాతవార్త**

మండలంలోని పుట్లవాండ్లపల్లి, మలకవారిపల్లి, ఎగువతాండా, దిగువతాండా గ్రామాల్లో శనివారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు. పుట్టపర్తి ఎమ్మెల్యే టికెట్ తిరిగి దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డికే కేటాయించడం పట్ల స్థానిక వైసిపి నాయకులు, కార్యకర్తలు బాణసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. రెండవ మారు ఎమ్మెల్యేగా దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డికి అవకాశం ఇచ్చిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి గెలుపును గిఫ్టుగా అందిస్తామన్నారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా చెప్పిన హామీలన్ని నెరవేరుస్తూ రెండవసారి కూడా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అధికారం చేపడుతుందని రెండోవమారు ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందుతారని నాయకులు పేర్కొన్నారు. పుట్టపర్తి నియోజకవర్గం ప్రజలకు అన్ని విధాలుగా ముందుండి ప్రతి ఒక్కరిని సంక్షేమ బాటలో నడిపించాలని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గజ్జల ప్రసాద్‌రెడ్డి, జెడ్‌పిటిసి కవిత శంకర్‌రెడ్డి, కన్వీనర్ సూరిరెడ్డి, డాక్టర్ సురేష్, నక్కల చెన్నప్ప, మండల యూత్ కన్వీనర్ సద్దపల్లి శ్రీధర్‌రెడ్డి, సర్పంచులు సురేందర్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, రంగారెడ్డి, కుమార్‌రెడ్డి, ఆదినారాయణ, ప్రకాష్‌రెడ్డి, షబ్బీర్, సరస్వతి, శంకర్, ఆదినారాయణ, కొండారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, దొడ్డప్ప, జయప్ప, ఎంపిటిసిలు పెద్దప్పయ్య, నాగరాజు, నారాయణస్వామి, శ్రీరాములు, సూర్యనారాయణరెడ్డి, మణికంఠ, పల్లె శ్రీకాంత్, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముమ్మర ప్రచారం చేపట్టిన పల్లె సింధూర



ప్రచారం నిర్వహిస్తున్న పల్లె సింధూర

**పుట్టపర్తి, మార్చి 16, ప్రభాతవార్త**

పుట్టపర్తి ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలోకి నిలిచిన పల్లె సింధూర అధిష్టానం ప్రకటన వెలువడగా మురమ్మర ప్రచారంలో తలమునకలై ఉన్నారు. శనివారం పుట్టపర్తి రూరల్ మండల పరిధిలోని గాజులపల్లి, బుగ్గపల్లి, కత్తివారిపల్లి, తదితర గ్రామాలలో తన భర్త పల్లె వెంకట కృష్ణకిషోర్‌తో కలసిప్రచారం నిర్వహించారు. తెదేపా, జనసేన, భాజపా ఉమ్మడి మ్యానిఫెస్టోతో పాటు తాను అధికారంలోకి వస్తే నియోజకవర్గ ప్రజలకు అందించే సేవా కార్యక్రమాలకు ప్రజలకు వివరిస్తూ , నియోజకవర్గంలోన 193 చెరువులను నీటితో నింపడంతో పాటు, నియోజకవర్గంలో పెద్ద ఎత్తున పరిశ్రమల స్థాపనకు తన వంతుగా కృషి చేస్తానని హామీ ఇస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట టిడిపి మాజీ జడ్పిటిసి శ్రీరామ్‌నాయక్, మడల మాజీ ఉపాధ్యక్షులు బొమ్మయ్య, నాగరాజు, మొహర్ అలి, వీరభద్ర, కేశవ, శ్రీరాములు, గోవిందు, కుళ్ళాయప్ప, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



ఓడిసిలో ప్రచారంలో పాల్గొన్నమాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

**ఎన్నికల ప్రచారం నిర్వహించిన పల్లె రఘునాథ్ రెడ్డి :** పుట్టపర్తి నియోజకవర్గ పరిధిలోని ఓడిసి మండలం టి.తమ్ములకుంట్లపల్లినందు మాజ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి తన కోడలు పల్లె సింధూరాను రానున్న ఎన్నికల్లో గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ముఖ్యంగా బాబు ష్యూరిటీ, భవిష్యత్తు గ్యారెంటీ, సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించడంతో పాటు పలె సింధూర అధికారం చేపట్టగానే నియోజకవర్గంలో చేసే అభివృద్ధి పనులు, పరిశ్రమల స్థాపక తదితర అంశాలను పెద్ద ఎత్తున ప్రజల్లోకి తీసుకెళుతున్నారు.

# పద్మశ్రీ గ్రహీత శ్రీధర్‌కు ఘనసన్మానం

## - ముఖ్యఅతిథిగా హాజరైన హైకోర్టు జస్టిస్




శ్రీధర్‌ను సన్మానిస్తున్న కళాశాల యాజమాన్యం

**హిందూపురం, మార్చి 16 ప్రభాతవార్త**

స్థానిక ఎస్‌డిజిఎస్ కళాశాల పూర్వ విద్యార్థి మాకం శ్రీధర్‌కు ఇటీవల కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ప్రదానం చేసిన నేపథ్యంలో స్థానిక ఆ కళాశాల యాజమాన్యం, పూర్వ విద్యార్థుల బ్యాచ్ సత్కరించింది. ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జస్టిస్ శ్రీనివాస్‌రెడ్డి హాజరయ్యారు. హిందూపురంలో పుట్టి పెరిగి ఇక్కడే డిగ్రీ వరకు చదువుకుని తదుపరి ఇతర ప్రాంతాల్లో ఉన్నత విద్యాభ్యాసం చేసి ప్రస్తుతం బెంగుళూరులో స్థిరపడి వివిధ రాష్ట్రాల విద్యా విధానం రూపకల్పనలో ప్రముఖ పాత్ర పోషించి కేంద్ర ప్రభుత్వం నూతన విద్యా విధానం పాలసీ రూపొందించిన కమిటీలో సభ్యునిగా విశేష సేవలు అందించినందుకు కేంద్ర ప్రభుత్వం శ్రీధర్‌ను పద్మశ్రీ అవార్డుకు ఎంపిక చేయడం ఎస్‌డిజిఎస్ కళాశాలకు, హిందూపురానికి గర్వకారణమని ఈ సందర్భంగా వక్తలు కొనియాడారు. అనంతరం ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ బైసాని రాంప్రసాద్, కళాశాల యాజమాన్యం కమిటీ, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధి తెదేపాతోనే సాధ్యం

## -మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు



కాలవును సన్మానిస్తున్న టిడిపి నాయకులు

**కణేకల్లు, మార్చి 16 ప్రభాతవార్త**

రాష్ట్ర అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమవుతుందని తెలుగుదేశం పార్టీ మాజీ మంత్రి, రాయదుర్గం శాసనసభ అభ్యర్థి కాలవ శ్రీనివాసులు అన్నారు. కణేకల్లు పట్టణం ఉరవకొండ రోడ్డులో రాయదుర్గం టిడిపి అభ్యర్థి కాలవ శ్రీనివాసులు శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. శుక్రవారం ప్రచారం నిర్వహించి రాత్రి కణేకల్లులోనే బసచేసి శనివారం ఉదయాన్నే ప్రచారం నిర్వహించారు. ఉరవకొండ రోడ్డు బస్టాండ్ ఏరియాలో ఇల్లు ఇల్లు తిరుగుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తు బాగుపడాలంటే తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమవుతుందని తెలుగుదేశం పార్టీ మాజీ మంత్రి, రాయదుర్గం అభ్యర్థి కాలవ శ్రీనివాసులు అన్నారు. వైసీపీ నాలుగు సంవత్సరాల 8నెలల్లో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కుంటపడిందన్నారు. ఏ ఊరు చూసినా ఏ రహదారులు చూసినా గుంతల మయమైనాయి అన్నారు. నిత్యవసర సరుకులు అకాశానంటాయని, కరెంటు బిల్లులు చూసి ప్రజలు కన్నీళ్లు పెడుతున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ప్రజల సురక్షితంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కళేకుర్తి లాలెప్ప, తెదేపా జిల్లా ఉపాధ్యక్షులు వేలూరి మరియప్ప, క్లస్టర్ ఇన్‌చార్జ్ ఆనందరాజులు, మాజీ కన్వీనర్ కళేకుర్తి సుదర్శన్, ఎస్‌కె మల్లికార్జున, శరబన్నగౌడ, ముజ్జు, మిల్ చంద్రశేఖర్ గుప్తా, రైతు డిపో చాంద్‌బాషా, అనిల్, నాగభూషణం, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# రాక్షసపాలన నుండి ప్రజలకు విముక్తి

## మాజీమంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి

**పుట్టపర్తి టౌన్ మార్చి16 ప్రభాతవార్త**



సమావేశంలో మాట్లాడుతున్న మాజీమంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి

రాష్ట్రంలో ఎన్నికల నోటిఫికేషన్ రావడంతో ఎపి ప్రజలకు రాక్షస పాలననుండి విముక్తి లభించిందని మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన టిడిపి కార్యలయంలో విలేఖరులతో మాట్లాడుతూ రాష్ట్రప్రజలు .జగన్‌కు బైబై చెప్పెందుకు సిద్దంగా ఉన్నారన్నారు.స్వయంగా రక్తం పంచుకొని పుట్టిన చెల్లెలు షర్మిల తో పాటు మరో సాదరి సునిత జగన్‌రెడ్డి ఓటు వేయవద్దని చెప్పిన విషయం ఆయన గుర్తుచేశారు. జగన్‌రెడ్డి ఐదేళ్ళ పాలనలో రాష్ట్రాన్ని అన్నివిధాల నాశనం చేశారన్నారు.ఎస్సి,ఎస్టీ వర్గాలకు సంబందించి 28 పథకాలు.బీసి వర్గాలకు చెందిన 30 పథకాలు, మైనారిటిలకు చెందిన 11 పథకాలు రద్దుచేసి రాక్షసానందం పొందారన్నారు. జగన్ పాలనకు ఈ రోజు నుండి ముగింపు పలికే సమయం వచ్చిందన్నారు.మరో 45 రోజుల్లో పూర్తి స్వేచ్ఛ వాతావరణం ఈ రాష్ట్రప్రజలు పొందుతారన్నారు.జగన్‌ను శాశ్వతంగా ఇంటికి పంపించేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారన్నారు.ఈ దుర్మార్గపు సైకో జగన్‌కు స్వస్తి పలికేందుకు ప్రజలు సిద్ధం కావాలని ఆయన కోరారు.

# ప్రజల కోసం పని చేసే వ్యక్తిని ఎన్నుకోండి

**- 20 సంవత్సరాలుగా తనను నమ్మారు.. కార్యకర్తలు, ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయలేదు - మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్**



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

**కదిరి, మార్చి 16 ప్రభాతవార్త**

ప్రజలు వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మీకోసం మీ ఊరి అభివృద్ధి కోసం పని చేసే వ్యక్తిని ఎన్నుకోవాలని మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పిలుపునిచ్చారు. శనివారం తననివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర అభివృద్ధి, జనహితం కోసం టిడిపి, జనసేన, బిజెపి పార్టీలు ఉమ్మడి కూటమిగా ఏర్పడ్డాయన్నారు. రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగిస్తున్న వైసీపీ ప్రభుత్వానికి ఇంటికి సాగనంపేందుకు రాష్ట్ర అభివృద్ధి ప్రజల ఆకాంక్ష మేరకు మూడు పార్టీలు జతకట్టాయన్నారు. గత 20 సంవత్సరాలుగా మీకోసం, మీ కుటుంబంలో ఒక్కడిలా ఈ ప్రాంత అభివృద్ధి కోసం పాటు పడ్డానని, ఊరిపై ఎనలేని అభిమానం ఉ oదని, ఊరి అభివృద్ధికి పాటు పడుతానన్నారు. ముఖ్యంగా ముస్లిం సామాజిక వర్గం, మంచి చెడులను ఆలోచన చేసుకోవాలన్నారు. ఈ ప్రాంతంపై తనకు ఎనలేని అభిమానం ఉందని, ఈ ఎ న్నికల్లో పోటీ చేసేందుకు తెలుగుదేశం, కదిరి ప్రాంత ప్రజలు ఆలోచన నిర్ణయం మేరకు అభ్యర్థిని ఎంపిక చేశారని, యశోధ దేవి గెలుపుకు ప్రతి ఒక్కరూ సైనికుళ్లా పని చేయాలని విజ్ఞప్తి చేశారు. 2014 ఎ న్నికల్లో తమ తప్పిదం వల్లే కేవలం 800 ఓట్లతో ఓడిపోయామన్నారు. 2019 ఎన్నికల్లో క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ లేకపోవడం వల్ల ఓటమి పాలయ్యామన్నారు. ప్రత్యేక పరిస్థితుల్లో వస్తున్న ఈ ఎన్నికల్లో నాయకత్వం బలంగా ఉందని, క్షేత్రస్థాయిలో కమిటీలు పార్టీలు ఉన్నాయన్నారు. బిజెపి, టిడిపి, జనసేన ఉమ్మడి అభ్యర్థిగా కందికుంట యశోధ దేవిని గెలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.కుల మతాలను అడుడ పెట్టుకునిరాజకీయాలు చేసే వారికి గట్టిగా బుద్ధి చెపాల్పని విజ్ఞప్తి చేశారు. తనపై కక్ష కట్టుకుని గ్లోబల్ ప్రచారాలు చేస్తారని వాటిని తిప్పి కొట్టాలన్నారు. 20 ఏళ్లుగా తను స్వార్థ పూరిత రాజకీయాలు ఏనాడూ చేయలేదని, ధనంతో అధికార పార్టీ నాయకులు ఓటర్లను కొనుగోలు చేస్తారని విజ్ఞతతో ఆలోచన చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. స్థిరమైన నాయకత్వంలో ఎవరు పని చేస్తారో అటువంటి అభ్యర్థికి ఓటు వేయాలని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# మరోమారు అనంత ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

## - టికెట్ ఖరారుతో వైసీపీ నేతల సంబరాలు



ఎమ్మెల్యే అనంతకు మిఠాయిలు తినిపిస్తున్న వైకాపా శ్రేణులు

**అనంతపురం సిటీ, మార్చి 16 ప్రభాతవార్త**

మరోమారు అనంతపురం ఎమ్మెల్యేగా అనంత వెంకటరామిరెడ్డి విజయం సాధిస్తారని వైసీపీ నేతలు ధీమా వ్యక్తం చేశారు. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యేగా అనంత వెంకటరామిరెడ్డి అభ్యర్థిత్వాన్ని ఖరారు చేస్తూ పార్టీ అధిష్టానం శనివారం ప్రకటించడంతో వైసీపీ శ్రేణులు పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించారు. ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి నివాసం వద్ద బాణా సంచాలు కాలుస్తూ, డ్రమ్స్ వాయిద్యాల మధ్య సంబరాలు చేస్తూ తమ ఆనందాన్ని పార్టీ శ్రేణులు వ్యక్తం చేశారు. అదే విధంగా పెద్ద ఎత్తున ప్రజా ప్రతినిధులు, పార్టీ నేతలు పలు విభాగాల



నాయకులు ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డిని కలిసి శాలువాలతో సత్కరించి బొకేలను అందించి మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పార్టీ నేతలు మాట్లాడుతూ.. అనంతపురం నగర అభివృద్ధికి ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఐదేళ్ల పాలనలో చేసిన కృషి నగర ప్రజల మన్ననలు చూరగొంటున్నారన్నారు. నగర ప్రజలంతా ఎమ్మెల్యే అనంతను మరోమారు గెలిపించేందుకు సిద్దంగా ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొన్ని అద్భుతాలు చేయడానికి కొంత మంది వస్తారు

## - ఇక జరగదేమో అనుకున్నది జరిగిపోతుంది



స్తూపం వద్ద వైసీపీ శ్రేణులతో ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

**శింగనమల, మార్చి 16 ప్రభాతవార్త**

కొన్ని అద్భుతాలు చేయడానికి కొందరు వస్తారు. ఇక జరగదేమో అనుకున్నది జరిగిపోతుంది. ఆ ఘనత చరిత్రలో నిలిచిపోతుంది. నేడు శింగనమల చెరువు లోకలైజేషన్ జరగడం నేడు ఎవరూ కలలో కూడా ఊహించనిది. ఎందుకంటే ఎందరో మహామహులు ప్రయత్నం చేసి విఫలమయ్యారు. ఒక మొండి పట్టుదల, ఒక మొండి ధైర్యం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని దృఢ సంకల్పం ఈ అసాధ్యాన్ని సుసాధ యం చేసింది. దశాబ్దాలుగా ఏ నాయకుడు చేయలేని పనిని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి చేసి చూపించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశీస్సులతో ఇది సాధ్యమైంది. శింగనమల చెరువును నమ్ముకున్న రైతులను, మత్స్యకారుల జీవితాల్లో శాశ్విత వెలుగులు నింపారు. నీరు ఒక భరోసా చెరువు ఒక ధైర యం, చేలల్లో పచ్చని పంటలు ఎదుగుతుంటే రైతన్న ఆత్మ విశ్వాసం కొండంత అవుతుంది. ఆ రైతులు ఈ ఘన విజయాన్ని పురస్కరించుకుని కృతజ్ఞత భావంతో నిర్మించిన స్తూపాన్ని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి ప్రారంభించారు. ఈ ఐదేళ్లు నీటి కోసం మీరు చేసిన పోరాటాన్ని ఈ నియోజకవర్గ ప్రజలు ఎప్పుడూ మర్చి పోరని హర్షధ్వనుల మధ్య రైతన్నలకు కృతజ్ఞతలు తెలిపారు.

# టిడిపి కార్యకర్తలతో అమిలినేని ఆత్మీయ సమావేశం





సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం, సమావేశానికి హాజరైన దృశ్యం




అమిలినేని సురేంద్ర బాబును సన్మానిస్తున్న దృశ్యం

**కంబదూరు,మార్చి 16,ప్రభాతవార్త:**

మండల కేంద్రంలో శనివారం కళ్యాణదుర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు మండల నాయకులు,కార్యకర్తలతో కలసి టిడిపి, బిజెపి, జనసేన ఉమ్మడిగా ఆత్మీయ సమావేశం నిర్వహించారు.అంతకు మునుపు పెద్దఎత్తున టిడిపి శ్రేణులు ఆయనకు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు ఆశయాలు నేరవేరాలంటే రాబోయే ఎన్నికల్లో కళ్యాణదుర్గంలో టిడిఇప గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కలసి కట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా తాను ఎమ్మెల్యేగా గెలుపొందితే కళ్యాణదుర్గం నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు.కష్టాల్లో ఉన్న ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని తెలియజేశారు.అనంతం అయన ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ టిడిపి తలపెట్టబోయే పథకాల గురించి ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# హిందూపురం పార్లమెంట్ టికెట్ కేటాయించండి

## - మాజీ ఎంపి నిమ్మల కిష్టప్ప





సమావేశంలో మాట్లాడుతున్న నిమ్మలకిష్టప్ప, సమావేశంలో పాల్గొన్న కార్యకర్తలు

**గోరంట్ల, మార్చి 16 ప్రభాతవార్త**

పార్టీ ఆవిర్భావం నుంచి దాదాపు 40 ఏళ్ల నుంచి పార్టీకి పని చేసిన కూడా తనకు పుట్టపర్తి నియోజకవర్గం నుంచి పోటీ చేయడానికి నిరాకరించడం బాధాకరమని, మళ్లీ చంద్రబాబునాయుడుతో కలుస్తానని, హామీ సంతృప్తికరంగా లేకుంటే మీతో చర్చించి నిర్ణయం ప్రకటిస్తానని మాజీఎంపి నిమ్మలకిష్టప్ప స్పష్టీకరించారు. పట్టణంలోని ఆయన స్వగృహం వద్ద పుట్టపర్తి నియోజకవర్గం పరిధిలోని వివిధ మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నిమ్మల కిష్టప్ప మాట్లాడుతూ.. 42 ఏళ్లుగా పార్టీని నమ్ముకుని పని చేస్తున్నానని, ఐదేళ్లుగా పుట్టపర్తి నియోజకవర్గం టికెట్ ఆశించానని, అందరూవస్తుందని ప్రోత్సహించారని, అయితే చివరగా నిరాకరించడంతో బాధాకరంగా ఉందన్నారు. ఓ సందర్భంలో స్వతంత్ర్య అభ్యర్థిగా బరిలో ఉందామా, పార్టీకి రాజీనామా చేద్దామా, రాజకీయాలకు దూరంగా ఉందామా అంటూ ఆలోచనలో పడ్డానని వెల్లడించారు. రాజకీయాలకు దూరంగా ఉందామంటే తమను నమ్ముకున్న వారు ఇబ్బందులు పడుతారన్న ఆలోచనలో పడ్డాననిచెప్పారు. అయితే తాను ఎప్పుడూ టికెట్ అడగలేదని, తానే ఇతరులకు టికెట్ ఇప్పించే అంత స్థాయిలో చంద్రబాబుతో సాన్నిహిత్యంఉండేదని వివరించారు. ఈ సమావేశంలో చెరువు మాజీ ఎంపిపి గఫూర్, కొత్తచెరువు మార్కెట్ యార్డు ఉపాధ్యక్షులు రఘుపతినాయుడు, మాజీ సర్పంచు నిమ్మల చంద్రశేఖర్, మాజీ మండల ఉపాధ్యక్షులు భాస్కర్‌రెడ్డి, బుక్కపట్నం వంశీ, మాజీ సర్పంచు చంద్ర, సున్నంపల్లి సర్పంచు నాగేంద్ర,మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ అల్లాబకాష్, నిమ్మల శ్రీధర్, పులేరు సుబ్రహ్మణ్యం, బాలకృష్ణ, చౌదరితోపాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 10వ తరగతి పరీక్షలను పకడ్బంధీగా నిర్వహించేందుకు చర్యలు

## - జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి



జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

**అనంతపురం కలెక్టరేట్, మార్చి 16 ప్రభాతవార్త**

ఈ నెల 18 నుండి 30వతేదీ వరకు నిర్వహించనున్న 10వ తరగతి పరీక్షలను పకడ్బంధీగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి తెలిపారు. జిల్లాలో 40,063 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారన్నారు. జిల్లాలో 142 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్షలు ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం 12.45 గంటల వరకు జరుగుతాయన్నారు. విద్యార్థులు ఉదయం 8.40 గంటలకు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలన్నారు. పరీక్షా కేంద్రాల్లోకి మొబైల్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్ గాడ్జెట్లను అనుమతించడం జరగదన్నారు. పరీక్షల్లో అక్రమాలకుపాల్పడితే చట్ట ప్రకారం చర్యలు వుంటాయన్నారు. వేసవిదృష్ట్యా తాగునీటిని అందుబాటులో వుంచడంతో పాటు ప్రత్యేకంగా మెడికల్ క్యాంపు ఏర్పాటుచేస్తున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద 144సెక్షన్‌అమలులో వుంటుందన్నారు. విద్యార్థులు ఆర్టీసిబస్సుల్లో ఉచితంగా ప్రయాణించవచ్చన్నారు. అనంతపురం నగరంలోని కెఎస్ఆర్ ప్రభుత్వ బాలికలఉన్నతపాఠశాలలో 9441575778, 9440594773 నెంబర్లతో కంట్రోల్‌రూం వుంటుందని వెల్లడించారు. గత ఏడాది కంటే మంచి ఫలితాలు వస్తాయని ఆశిస్తున్నట్లు 10వ తరగతి పరీక్షలు విజయవంతంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు.